# టుమారోస్ స్టోరీ

## (అను కష్ట కథ)

భగ్గుమంటున్న ఎండల్లో త్రవ్వకాలు జరుగుతున్నాయి. నీడకోసం అక్కడ చెట్లు కూడా లేవు. పిత్ హేట్స్ తలకి తగిలించుకుని సైంటిస్టులు ఎండబారి నుండి తమని రక్షించుకుంటున్నారు. ఎండ వేడికి నల్లబడ్డ శరీరాలతో చెమటలు ధారాపాతంగా కారుతున్నా, ఏమాత్రం రక్షణ లేకుండా సూర్యకాంతిలో శరీరాలు మాడుతున్నా ఏమీ పట్టించుకోకుండా తమ పని తాము చేసుకుపోతున్నారు కూలీలు. తవ్వకాలు గత నాలుగు నెలలుగా నిర్విరామంగా జరుగుతున్నాయి. పగలు మండే సూర్యకాంతిలో — రాత్రులు మండే పవర్ ఫుల్ హేలోజెన్ లైట్ల కాంతిలో పనిచేస్తున్న కూలీలకి ఈ కార్యక్రమంలోని ప్రాముఖ్యత ఏమిటో తెలియదు. తెలుసుకోవాలనే కుతూహలం వాళ్ళలో లవలేశం కూడా లేదు.

ఈ త్రవ్వకాలెందుకో... ఈ శ్రమదేనికో... వాళ్ళకి కావలసింది సాయంత్రానికి కూలి డబ్బులు... మంచి వేడివేడి చపాతీలు... కూరలు... అన్నం... అప్పుడప్పుడూ కాంప్ సూపర్‌వైజర్ ఉచితంగా సప్లై చేసే సారా... రెండు రోజుల కోసారి షిఫ్ట్ డ్యూటీ అయాక తలో రెండు గ్లాసులు సారా ఇచ్చేవారు. పని మూడు షిఫ్ట్‌లలో జరుగుతోంది.

కూలీలు నవ్వుకునేవారు. పెద్ద దొరలు చేసే పిచ్చి పనులలో ఇది కూడా ఓ భాగం అని వారిలో చాలా మంది ఉద్దేశం. లేకపోతే అర్థం పర్థంలేని ఈ త్రవ్వకా లేమిటి? ఎముకలూ... కుండ పెంకులూ... వింతవింత పుర్రెలు... ఇటికలు... వీటిని మాస్తే చాలు దొరలు ఇంతింత ముఖాలు చేసుకుని వాటిని వజ్రవైఢూర్యాల లాగా భద్రపరచుకుంటున్నారు. అయినా ఎవడి వెర్రి వాడికానందం! చదువు కున్నోళ్ళలో వున్నంత మంది పిచ్చోళ్ళు కాయకష్టం మీద బ్రతికే వాళ్ళలో వుండరని వాళ్ళ నమ్మకం. అందుకే వాళ్ళకి వెర్రి బాగుల సైంటిస్టులని మాస్తే జాలి. ఏ పనీ దొరకని ఈ రోజుల్లో ఈ మాత్రం పని... వాళ్ళు ఇచ్చే డబ్బులు... పెట్టే తిండి... మందు... అంతా బ్రహ్మాండంగా వున్నాయి.

హుషారుగా పనిచేస్తున్నారు కూలీలు. సైట్ సూపర్ వైజర్ దగ్గరుండి సలహాలిస్తూ త్రవ్వకాలెలా చేయవలసిందీ, దొరికే ఎముకలకీ, కుండ పెంకులకీ, పుర్రెలకీ ఏమీ హాని జరగకుండా పనిచేయిస్తూ వున్నాడు.

ఒక కూలీ అడిగాడు చెమట తుడుచుకుంటూ.

'ఎందుకు సామీ ఈ తవ్వకాలు? లంకెల బిందెలేమైనా వున్నయ్యా ఇక్కడ?'

సైట్ సూపర్‌వైజర్‌కి వళ్ళు మండింది కళ్ళెర్రజేసి అన్నాడు

"ఆ విషయాలన్నీ నీ కెందుకు? వెధవ ప్రశ్నలు మవ్వాను నోరు మూసుకుని పనిచేసుకో పో" అంటూ కసిరాడు.

నిజానికి సూపర్‌వైజర్‌కి కూడా తెలియదు సమాధానం. అతడి పని. తవ్వకాలు ఏమాత్రం జాప్యం లేకుండా పద్ధతిగా జరిగేలా మాసుకోవడం మట్టుకే... అది ప్రాజెక్ట్ ఆఫీసర్ ఇచ్చిన ఆర్డర్. త్రవ్వకంలో తీసుకొనవలసిన జాగ్రత్తలు కూడా ఆర్డర్స్‌లో స్పష్టంగా పొందుపరచారు. వాటిని అతడు తు.చ. తప్పకుండా అమలు పరచి తన డ్యూటీ చేస్తున్నాడు. మాచాయిగా అతడికి తెలిసినది ఇదేదో సైంటిఫిక్ ప్రాజెక్ట్ అని. అది చాలు అతడికి. ఇంతకన్నా ఎక్కువ తెలుసుకోవాలన్న కుతూహలం లేదు.

ఆ రాత్రి మీటింగ్ జరిగింది. ప్రాజెక్టులోని టాప్ సైంటిస్టులందరూ పాల్గొన్నారు. ఆంథ్రపాలజిస్ట్స్... జియాలజిస్ట్స్... పేలియంటాలజిస్ట్స్... పేలియో బోటనిస్ట్స్... పేలియో క్లైమటాలజిస్ట్స్... ఫిజికల్ జియాలజిస్ట్స్... పెట్రాలజిస్ట్స్... రకరకాల శాస్త్రాలు... వీరిలో అన్ని దేశాల వారున్నారు. రష్యన్స్, అమెరికన్స్, ఇంగ్లీష్, ఫ్రెంచి, చైనీస్, ఇండియన్, జపనీస్, స్వీడిష్, ఆఫ్రికన్, అరబ్ అందరూ శాస్త్రజ్ఞులు వారివారి రంగాల్లో నిష్ణాతులు. ఇంటర్నేషనల్ అవార్డ్ గ్రహీతలు. తమ జీవితాన్ని శాస్త్ర విధానానికి అంకితం చేసిన మనుషులు. వారికి వేరే అభిరుచులు లేవు. వారూ వారి లాబ్స్, స్పెసిమన్స్, ప్రయోగాలు, స్టడీస్, పేపర్స్ పబ్లిష్ చేయడం, బుక్స్ రాయడం, నేషనల్, ఇంటర్నేషనల్ సెమినార్లలో పాల్గొని తమ అభిప్రాయాల్ని వ్యక్తపరచడం, ఇతరుల అభిప్రాయాల్ని సేకరించడం, హేతుబద్ధంగా తమ శాస్త్రాన్ని సరైన దిశగా పయనించేలా మాసుకోవడం. అందులోనే వున్నది తమ జీవన పరమావధి అనే ధృఢ నమ్మకం.

కాంప్‌లో వారం రోజులకోసారి మెయిన్ టెంట్‌లో సమావేశం జరుగుతుంది.

పెట్రోమాక్స్ లాంతర్ల కాంతిలో, ఉసిళ్ళు చుట్టూ తిరుగుతుండగా, ఇతర కీటకాలు బాధిస్తుండగా, దోమలు ఒక పక్క వేధిస్తుండగా శాస్త్రజ్ఞులందరూ టేబుల్స్ చుట్టూ కూర్చుని చేతులలో ఐస్‌వేసిన డ్రింక్స్ — రమ్ పంచ్, సాఫ్ట్ డ్రింక్స్, లెమనేడ్, ఫ్రెష్ వైన్ నింపిన గ్లాసులలో, కోల్డ్ బీర్ కాన్స్‌తో ఇతర పానీయాలని సిప్ చేస్తూ ఆ వారంలో జరిగిన కార్యక్రమాన్ని రివ్యూ చేస్తారు. ఇది గత రెండు నెలలుగా జరుగుతోంది.


మధ్యకాలంలో త్రవ్వకాలలో దొరికిన వస్తువులు అతి జాగ్రత్తగా పేక్‌చేసి, అప్పుడు తీసిన ఫోటోలని, త్రవ్వకం కొలతలని, లొకేషన్‌ని, ఇతర డాటాని జాగ్రత్తగా నోట్ చేసుకుని మరుసటి వారపు కార్యక్రమాన్ని చర్చల తర్వాత నిర్ణయించుకుని వారివారి లాబ్స్‌కి వెళ్ళిపోతారు.

ఏ విభాగానికి చెందిన విషయాన్ని ఆ విభాగపు స్పెషలిస్ట్ విశ్లేషించి అందరికీ తెలియజేస్తాడు. ఏమైనా ముఖ్యమైన (బ్రేక్ త్రూ) సంఘటనలు లేకపోతే రివ్యూ రొటీన్‌గా జరుగుతుంది.

అందరూ సీట్లలో కూర్చున్న తర్వాత ఆంత్రోపాలజిస్ట్‌ల నాయకుదు లియోనిద్ పాస్టవ్‌స్కీ ఇలా అన్నాడు:

"కామ్రేడ్స్! మన ప్రాజెక్ట్‌కి యునైటెడ్ నేషన్స్ ఇచ్చిన వ్యవధి ఆరు నెలలు మాత్రమే అన్న విషయం మనం మరచి పోకూడదు. ఫండ్స్ దాదాపు ఆ కాలానికి పరిమితమై వున్నాయి. మనం ఎంత పొదుపుగా వాడినా ప్రాజెక్ట్ కాలాన్నీ, పరిధినీ పెంచలేము. మీకు బాగా తెలుసు. మనమందరం ఎంత బిజీ మనుషులమో... శాస్త్రజ్ఞులుగా మనకి ఇతర బాధ్యతలున్నాయి. టీచర్స్‌గా, రిసెర్చ్ చేసే విద్యార్థులకి గైడ్స్‌గా, అలాగని తొందరపడమని నేను చెప్పడం లేదు. ఇది డెలికేట్ ఆపరేషన్. అతి సున్నితమైన వ్యవహారం. హర్రీ బర్రీగాచేస్తే మొదటికే మోసం రావచ్చు. అతి సున్నితమైన స్పెసిమన్లు నాశనమై పోతాయి. మన ప్రాజెక్ట్‌కి మూలాధారం స్పెసిమన్లని మనకి తెలుసు. ఎంతో మృదువుగా హేండిల్ చేయవలసిన బాధ్యత మనమీద వుందని మీకు నేను చెప్పవలసిన అవసరం లేదు. కాని నాకో సందేహం వస్తున్నది. ఇంతవరకూ వచ్చిన సమాచారాన్ని బట్టి చూస్తే మనం వెదుకుతున్నది ఇక్కడ దొరుకుతుందన్న నమ్మకం నాకు లేదు. ఒక వేళ నా నమ్మకానికి భిన్నంగా నిజంగానే మన ప్రయోగం సఫలమైతే నా నమ్మకాన్ని మార్చుకోవడానికి నేను సిద్ధం. నా అభిప్రాయాన్ని ఈ సమావేశానికి తెలపడం నా ప్రధాన బాధ్యతగా నేను భావిస్తున్నాను" అని కూర్చున్నాడు.

లియోనిద్ బ్లంట్‌గా మాట్లాడతాడని అందరికీ తెలుసు. మంచి మనిషి...




కె. సదాశివరావు

# తుప్పు ధ్వంసం చేస్తుంది

త్రీ-ఇన్-వన్ బ్రాండ్ ఆయిల్ తుప్పును నిరోధించడానికై తప్పనిసరిగా వాడవలసిన నూనె. ఉత్తమ నాణ్యత గల నూనెలు కలిపి ప్రత్యేకించి తయారు చేయబడిన ఈ నూనె కందెన నూనెగా పనిచేస్తుంది, యంత్ర భాగాలను శుభ్రం చేసి కాపాడుతుంది.






## త్రీ-ఇన్-వన్
బ్రాండ్ ఆయిల్


తుప్పు నిరోధించడానికి తప్పనిసరి


ఎక్సెలెంట్ టీచర్... గుడ్ స్టూడెంట్... సూపర్బ్ సైంటిస్ట్... అన్నింటినీ మించిన రేషనల్ క్రేవర్ **అతడు**

అతడి భారీ శరీరం కుర్చీలో సర్దుకుంది. చేతిలోని వొడ్కా గ్లాసులో ఓ సిప్ తీసుకున్నాడు లియొనిద్.

అతడి అభిప్రాయాన్ని జాగ్రత్తగా విన్నారు ఇతర శాస్త్రజ్ఞులు వారిలో వున్నది—

బ్రయాన్ గ్రెగ్‌సన్ — ఇంగ్లీష్ మన్
జాన్ మక్‌డొనార్డ్ — అమెరికన్
ఇంగ్‌మార్ నిల్‌సన్ — స్వీడిష్
మియాకా సుబిడా — జపనీస్
వూ చింగ్‌వాంగ్ — చైనీస్
ఫ్రాన్స్వా గిలార్డ్ — ఫ్రాన్స్
సురేష్ రావ్ — ఇండియా
ఫ్రీడిచ్ ష్లీమన్ — జర్మన్
ఫ్రాన్సెస్కో ఫాబియోలా — ఇటాలియన్
మొంగానా జాంబోజా — ఆఫ్రికన్
మహమ్మద్ ఆలీఖాన్ — అరబ్




జాన్ మెక్‌డొనాల్డ్ లేచాడు. అతడు అమెరికన్ నీగ్రో. యూనివర్సిటీ ఆఫ్ కాలిఫోర్నియా బర్కిలీ కాంపస్‌లో ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నాడు. చేతిలోని బీర్‌మగ్ నుండి ఓ గుక్క తీసుకుని తన అభిప్రాయాన్ని చెప్పాడు.

"ఫ్రెండ్స్! అనుకున్న ప్రకారం అంతా జరిగితే సైన్స్ పరిస్థితి మరో విధంగా వుండేది. ఈ సంగతి మీకందరికీ తెలుసు. మనం నిర్ణయించుకుని వేసిన ప్లాన్ ప్రకారం ఈ ప్రాజెక్టు ఓ దారికి రాకపోతే ప్రాజెక్టు సమయాన్ని పెంచుదాం. అలాగే ఈ ప్రాజెక్టుకి కేటాయించిన డబ్బు సరిపోకపోతే మనమందరం యునైటెడ్ నేషన్స్‌కి సంయుక్తంగా ఎడిషనల్ ఫండ్స్‌కోసం అప్లైచేద్దాం. అంతేకాని, ఇలాంటి కారణాలవల్ల మధ్యంతరంగా ప్రాజెక్ట్‌ని వదిలివేయడానికి నేను అంగీకరించలేక పోతున్నాను. అయామ్ టెరిబ్లీ సారీ" అని కూచున్నాడు. అతడి నల్లటి ముఖం చెమటతో, ఉద్వేగంతో లాంతరు కాంతిలో మెరిసింది. మగ్‌లో వున్న బీర్ మరో గుక్క వేశాడు మెక్ డొనాల్డ్.

తర్వాత చర్చ సాగింది. సుహృద్భావ వాతావరణంలో నిర్ణయాలు తీసుకున్నారు.

ప్రస్తుతం జరుగుతున్న త్రవ్వకాలు వీలుంటే కాస్త స్పీడ్ పెంచడానికీ, ఇంకా ఎక్కువమంది సూపర్‌వైజర్స్‌ని, రిసెర్చ్ స్కాలర్స్‌ని అపాయింట్‌చేసి ఫీల్డ్ వర్క్ త్వరలో జరిగేలా చూడాలనీ, దొరికే స్పెసిమన్లని, త్రవ్వకాల్లో లభించే వస్తువులని

 * రెక్కిట్ మేనర్స్ అండ్ కం. లి. వారి ట్రేడ్‌మార్కు వాడకానికి లైసెన్సుదారు. OBM/8189-TEL

ఎంతో జాగ్రత్తగా రక్షించాలనీ, అదనపునిధులకోసం యునైటెడ్ నేషన్స్‌కి, నోబెల్ ఫౌండేషన్‌కి, సైంటిఫిక్ రీసెర్చ్ ప్రోత్సహించే ఇతర దేశాల ఫౌండేషన్స్‌కి అప్లికేషన్లు పెట్టాలనీ నిర్ణయాలు తీసుకున్నారు. వాటిని అమలు చేయడానికి కమిటీలు ఏర్పాటు చేశారు. ఆపైన డిన్నర్. తర్వాత అందరూ తమ టెంట్స్‌కి వెళ్ళిపోయారు.

మనిషి ఎలా ఉద్భవించాడో తెలుసుకోవాలన్న జిజ్ఞాస ప్రతి జాతిలోనూ వుంది. నాగరికత ప్రారంభమైన మొదటి రోజుల నుండీ వున్న ఈ ప్రశ్నకి సమాధానం అంత తేలికగా దొరకలేదు. హిందువులు మనుషుల్నీ, ఇతర జీవుల్నీ బ్రహ్మదేవుడు తన స్వంత చేతులతో చేస్తుంటాడని నమ్మేవారు. అలాగే విష్ణువు రక్షిస్తాడనీ, శివుడు నాశనం చేస్తాడని ఈ త్రిమూర్తులు సృష్టి, స్థితి, లయలకి నాథులని, వారి లీలలవల్ల సకల చరాచర ప్రాణులకి జీవన్మరణాలు సంభవిస్తుంటాయని నమ్ముతారు. అలాగే క్రైస్తవులు ప్రారంభంలో దేవుడు భూమ్యాకాశాలను సృష్టించాడనీ, అప్పుడు చీకటి కమ్మి వుండగా దేవుడు 'లెట్ దేర్ బి లైట్' అనగా వెలుగు కలిగిందనీ, ఆపైన మిగిలిన సృష్టి కార్యక్రమం ఓ పద్ధతి ప్రకారం, దైవ నిర్ణయం ప్రకారం జరిగాయని బైబుల్ ఓల్డ్ టెస్ట్‌మెంట్‌లోని 'జెనెసిస్' అధ్యాయంలో వున్న విషయాలను క్రైస్తవులు, యూదులు నమ్ముతారు. ఇలాగే రకరకాల మతస్థుల్లో రకరకాల నమ్మకాలు ప్రచారంలో వున్నాయి.

కాని, శాస్త్రపరంగా ఛార్లెస్ డార్విన్ సిద్ధాంతాల ప్రకారం మానవుడు కోతుల నుండి పరిణామక్రమంలోని మార్పు చేర్పులవల్ల జరిగిన ప్రకృతి లీలలో భాగంగా ఉద్భవించాడు. ఎన్నో తరాల కోతులు ఈ జగన్నాటకంలో భూమికలు నిర్వహించాయి. వాటిలో ముఖ్యమైన కోతులు — రామా పిథికస్ పంజాబికస్ (అరవై లక్షల సంవత్సరాల నాటి కపి జాతి). ఆస్ట్రేలో పిథికస్ ఆఫ్రికానస్ (నలభై లక్షల సంవత్సరాల నాటి కోతి)

ఈ కోతుల నుండి ఎన్నో మార్పులతో చేర్పులతో మానవుడు ఓ ముప్పైవేల ఏళ్ళనాడు ఉద్భవించాడని శాస్త్రజ్ఞుల నమ్మకం. సమాంతరంగా వేరువేరు భౌగోళిక ప్రాంతాలలో వివిధమైన మానవ జాతికి సమీప జీవులు — నియాండెర్తాల్ మనిషి, రొడీషియన్ మనిషి, పాలెస్తీనియన్ మనిషి — వీరందరి నుండి ఆధునిక మానవుడు పరిణమించాడు. జీవ చరిత్ర పథంలో పుట్టి మట్టిలో కలిసిపోయి శిలాజాలు (ఫాసిల్స్)గా మారి ఆయాకాలపు మట్టి పొరల్లో నిక్షిప్తం చేయబడి శాస్త్రజ్ఞుల తవ్వకాల్లో బయటపడ్డ శిలాజ విశేషాల అధ్యయనంవల్ల లభించిన సమాచార బలంతో, సైంటిఫిక్ డేటింగ్ (కార్బన్ 14, U 232) మొదలైన పరిస్థితులతో వాటి కాలమాన పరిస్థితులను అంచనా వేసి స్థిరపరచిన సిద్ధాంతాల సమన్వయం ప్రస్తుత అవగాహన.

కాని ప్రశ్న ప్రశ్నగానే మిగిలిపోయింది.

ఇంతకీ మిస్సింగ్ లింక్ ఎవరు?

నిజానికి ఏ కోతి నుండి మనిషి పుట్టాడు?

బెర్నార్డ్ కాంప్‌బెల్ వేసిన పరిణామపు వృక్ష చిత్రంలో రకరకాల జాతి కోతులకి శాఖలు కేటాయించాడు. కొన్ని శాఖలు అస్తవ్యస్తంగా మధ్యలో ఆగిపోయాయి. కొన్ని శాఖలుమాత్రమే లక్షలాది ఏళ్ళను దాటి పరిణామ క్రమంలోని వడిదుడుకులను తట్టుకుని **SURVIVAL OF THE FITTEST** ప్రకృతి పరిస్థితులకనుగుణంగా మార్పులు చేర్పులు చేసుకుంటూ బ్రతికి బట్టకట్టి ప్రస్తుత మానవావిర్భావానికి దారితీశాయి.

ఇందులో శాస్త్రజ్ఞుల ఆలోచనలలో ఓ నిబద్ధమైన శాశ్వత పరిష్కారం లేదు.

వుండడానికి ఆస్కారం లేదు కూడా.

ఎందుకంటే లక్షలాది సంవత్సరాలనాటి పుర్రెలు, ఎముకలు, అస్థి పంజరాలు ఆ యుగపు మట్టిలో ఎంత జాగ్రత్తగా భద్రపరచబడినప్పటికీ — ఆ దొరికిన ముక్కల్ని ఆధారం చేసుకుని పూర్తి జంతువును నిర్మించడంలో దాని అలవాట్లు, జీవన విధానం, ఆనాటి వాతావరణ పరిస్థితులు, ఆ జంతువు ఆనాటి ప్రకృతి తీవ్రతలకి ఎలా తట్టుకోగలిగిందో ఇవన్నీ హేతుబద్ధమైన విధంగా మోడల్స్ నిర్మించి సిద్ధాంతీకరించడం కష్టమైన పని.

పేలియో ఆంత్రోపాలజీ మొదటి రోజుల్లో శాస్త్రంగా ఓ ఏకాకి. రానురాను ఇతర సైన్సెస్ — భూగర్భశాస్త్రం, ఫిజిక్స్, బోటనీ, క్లైమటాలజీ, కెమిస్ట్రీ, మోలిక్యులర్ బయాలజీ వంటివి కొత్త దృక్పథాలతో నూతన కోణాల నుండి సమాధానాలు వెతకడానికి సహకరించాయి.

చాలా మంది సైంటిస్టుల దృష్టిలో మిస్సింగ్ లింక్ కోసం వెతకడం ఓ గేమ్! పజిల్ పూరించడం.

ఈ గేమ్‌లో ఎన్ని రకాల సైంటిస్టులు పాల్గొంటే అంత మంచిదని వారి అభిప్రాయం. సమస్యని అన్ని కోణాల నుంచీ సమగ్రంగా పరిశీలించవచ్చు. ఈ పద్ధతిలోని సౌలభ్యం అందరికీ నచ్చింది.

దాని ఫలితం?

"ఇంటర్నేషనల్ సెర్చ్ ఫర్ ది మిస్సింగ్ లింక్."

రామా పిథికస్ కోతి కొన్ని లక్షల సంవత్సరాలనాడు ఇండియా ఆఫ్రికాలలో పుట్టింది.

రామా పిథికస్ ఎముకలు, పుర్రెలు శిలాజాలుగా మారి హిమాలయాల దగ్గరున్న శివాలిక్ కొండల దగ్గర దొరికాయి. అందువల్ల బృందపు హెడ్ క్వార్టర్స్ అక్కడ



ఇటీవల కాకినాడ సూర్య కళామందిరంలో "తూర్పు గోదావరి జిల్లా బ్రైట్ బ్లిస్ సెంటర్ ఫర్ బ్లైండ్" ఆధ్వర్యంలో జరిగిన ఒక సభలో ప్రసంగిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఎ. కృష్ణస్వామి. వేదికపై శ్రీ ఎ. రాజు, శ్రీ జ్యోతుల సీతారామమూర్తి వున్నారు

వుంచాలని నిర్ణయించడం జరిగింది.

ప్రస్తుతపు తవ్వకాలు అక్కడే జరుగుతున్నాయి.

శివాలిక్స్‌లో జరిగిన పూర్వపు తవ్వకాలలో అన్ని రకాల ఫాసిల్స్ లభించాయి.

డైనోజార్స్(రాక్షస బల్లులు)

ప్రస్తుతం భూమి మీద తిరుగుతున్న జంతువుల తాలూకు పూర్వీకులవదగ్గ ప్రాణుల శిలాజాలు ఇక్కడ వేలాది స్పెసిమన్స్ దొరికాయి.

భూగర్భ శాస్త్రప్రకారం ప్రాచీన కాలాన్ని ఈ విధంగా విభజించారు.

పురాతన కాలం (ప్రీకేంబ్రియన్)


ప్రాచీన జీవకాలం (పేలియో జోయిక్)

మధ్య జీవకాలం(మెసో జోయిక్)

ఇటీవలి కాలం (కెయినో జాయిక్)

భూగర్భ శాస్త్రజ్ఞుల లెక్కల ప్రకారం భూమి వయస్సు నలభై ఐదు వేల కోట్ల సంవత్సరాలు.

స్వాతి
సపరివారపత్రిక
లల్లాదేవి
సీరియల్
ప్లేట్ సిక్స్‌టీన్
ఆ యువకులంతా
ఏమయ్యారో?
ఆపరువాలయువతి ఏమయ్యిందో?
నడిరోడ్డులో- నెత్తుటి వాగులో-
ఆ గురువుప్రాణాన్ని తీసిందెవరో?
ఇన్ని కిరాతకాల వెనక
అతడి హస్తం వుందని
ఆమెకు తెలుసు!
శిక్షించగలిగే అధికారంకూడా
ఆమెకుంది! కానీ- ఆ నేరాన్ని
ఋజువుచేసే సాక్ష్యాలు...?
అనుక్షణం ఉద్విగ్నంగా చదివించే
స్పీడ్ సీరియల్
వచ్చేవారమే ప్రారంభం!



అందువల్ల జియాలజిస్టుల లెక్కల్లో పది లక్షల సంవత్సరాలంటే పెద్దగా చెప్పుకోదగ్గ విషయం కాదు.

ప్రకృతి నిర్ణయాల ప్రకారం జరగవలసిన పరిణామాలకి కావలసిన సమయం లక్షలాది సంవత్సరాలలో వుండడం సహజం. ఆ కాలాన్ని నిర్దుష్టంగా కొలవడానికి ప్రస్తుతం ఎన్నో విధానాలున్నాయి.

నాలుగు నెలల నుండే తవ్వకాలు జరుగుతున్నాయి. దొరికిన శిలాజాలు పాతవే. కొత్త విషయాలేవీ బయట పడలేదు. ఈ ప్రాజెక్ట్‌కి యునైటెడ్ నేషన్స్ ఇరవై అయిదు లక్షల డాలర్లు గ్రాంట్ ఇచ్చింది. ఈ డబ్బు అన్ని దేశాల నుండి కూర్చబడిన నిధినుండి కేటాయించారు.

ఉత్సాహవంతులైన వారి వారి రంగాలలో నిషాతులైన యువశాస్త్రజ్ఞులను, వారితో బాటు అనుభవజ్ఞులైన డాయెన్స్(DOYENS) అనదగ్గ శాస్త్రజ్ఞులనీ సెలెక్ట్ చేశారు.

ఇరవయ్యో శతాబ్దపు సైంటిఫిక్ ప్రాజెక్టుల్లో ఇది ముఖ్యమైనది.

ఈ కార్యక్రమం క్రీ.శ. 1898లో ప్రారంభమయింది.

ఇదీ జరిగిన కథ.

మరో వారం రోజులు తవ్వకాలు జరిగాయ. కాని చెప్పుకో దగ్గ సంఘటన లేమీ జరగలేదు.

ఆ రోజు చారిత్రాత్మకమైన రోజు.

త్రవ్వకాల్లో రెండు చోట్ల... అద్భుతమైన... అనూహ్యమైన ఫలితాలు వచ్చాయి చరిత్ర మారిపోయేలా.

కూలీలు తవ్వుతుండగా ఓ చోట ఏదో గట్టిగా తగిలింది, ఖంగ్ మన్న శబ్దంతో.

సైంటిస్ట్స్ అందరూ చూస్తుండగా, వీడియో కెమెరాలు ఈ సంఘటనని రికార్డ్ చేస్తుండగా తవ్వకం జరిగింది.

గుండెలు కొట్టుకుంటుండగా...

అందరి కళ్ళు పెద్దవయి దాదాపు తల్లోంచి బయటకు వస్తుండగా...

మెదడు పనిచేయడం మానేసి కాలం స్తంభించగా...

బయట పడింది మెటల్‌తో నిర్మించబడ్డ ఓ మెషిన్. దానికి అక్కడక్కడా గ్లాస్ విండోస్ వున్నాయి. దాని సైజు ఓ చిన్న కారు అంత వుంది. గుండ్రంగా వుంది గ్లోబ్‌లా. మట్టి కొట్టుకున్నప్పటికీ దాని మెటల్ ఉపరితలం విచిత్రంగా మెరుస్తోంది.

లొకేషన్ రీడింగ్స్ తీసుకుని ఎంతో జాగ్రత్తగా మెయిన్ టెంట్‌కి చేరవేసి దానిని సెంటర్ టేబుల్ మీద పెట్టి దానిని అన్ని కోణాల నుండీ చూశారు సైంటిస్టులు.

వారికి ఏమీ అంతుబట్టలేదు. వింత పరిణామం.

కోటి సంవత్సరాల నాటి మట్టిపొరల్లో ఆ నాటి శిలాజాలు తప్ప వేరే వస్తువులు దొరికే అవకాశం లేదు.

కాని ఇప్పుడు లభించిన వస్తువేదో సైన్స్‌ని విప్లవాత్మకంగా మార్చివేయబో తూంది.

తమకెవ్వరికీ అర్థంకాని విధంగా ప్రపంచం మారిపోయింది ఆ క్షణంలో.

సైంటిఫిక్ థియరీలూ, న్యాయాలూ మానవ మేధస్సుని చిలికితీసిన అమృతపు చినుకులు.

సైంటిస్టుల ప్రపంచంలో ఓ ఆర్డర్... నిబద్ధత వుంటుంది. అక్కడ ఆశ్చర్యకర సంఘటనలకి చోటు వున్నా, హేతుబద్ధంగా జరిగే పరిణామాలకి, ప్రయోగశాలల్లో నుండి ఎంతో కృషి చేసిన పిదప వచ్చే ఫలితాల విశ్లేషణల వల్ల లభించే జ్ఞానం ఒక విధంగా వారికి మనోధైర్యం కలిగిస్తుంది.

ప్రస్తుతం పరిణామం ఊహాతీతం.

మానవుడింకా పుట్టని రోజుల పొరలవి.

ఆ భూమి పొరల్లో ఇతర జీవులే లభించాలి సిలియంటాలజీ ప్రకారం.

ఈ మెషిన్ ఏదో... మానవ మేధస్సు నుండో, ఇతర బుద్ధి జీవుల మేధా ప్రపంచం నుండో శాస్త్ర ప్రకారం నిర్మించబడినది.

**What is it doing in that st ate?**

ఉద్వేగం భరించలేక చాలా మంది సైంటిస్టులు మధ్యాహ్నం టెంపరేచర్ వలనైై

అయిదు డిగ్రీల దగ్గర వున్న సమయంలో విపరీతంగా వోడ్కా, జిన్, విస్కీ, రమ్, బీర్ అన్నీ మోతాదు మించి తాగి పడిపోయారు.

ఎస్కేప్ ఫ్రమ్ ది అన్ రియల్ వరల్డ్!

ఎస్కేప్ ఫ్రమ్ మాడ్‌నెస్!!

సర్వెంట్స్ వారిని మోసుకెళ్ళి టెంట్స్‌లో కాట్స్ మీద పడవేశారు. మిగిలిన వారు అతి శాంత స్వభావులు... బొత్తిగా ఆల్కహాలిక్ డ్రింక్ ముట్టుకోనివారు.

వాళ్ళు హిస్టీరికల్‌గా ప్రవర్తించారు.

జుట్టు పీక్కోవడం...

నుదుటి మీద అరచేతితో బలంగా కొట్టుకోవడం...

విరగబడి నవ్వడం...

కళ్ళు తేలవేసి మూర్ఛ రోగుల్లా ట్రాన్స్‌లో వున్నట్టుగా చూపడం...

వింత వింత ప్రవర్తనలు...

వాళ్ళ మనసుల లోతుల్లో నిబిడీకృతమైన, అనూహ్యమైన భావనలు బయటకు బరితెగించిన దయ్యాల్లా వచ్చి మీద పడి వారిని పిచ్చి పిచ్చిగా ప్రవర్తించేలా చేశాయి.

"ఓ స్వీట్ జీసస్!"

"ఏడు కొండల వాడా!"

"గుడ్ గ్రీఫ్!"

"ఫర్ పీట్స్ సేక్!"

"మామా మియా"

రకరకాల విషాద ప్రకటనలు, రకరకాల ఆక్రోశాలు.


కాంప్ డాక్టర్‌కి ఈ విపరీత పరిణామం సమస్యగా తయారయింది. శాయశక్తులా ప్రయత్నించి అందరూ నిద్రపోయేలా చేశాడు.

అలా వారి మనస్సులకీ శాంతి దొరికింది.

మర్నాటికి కొద్దిగా తేరుకుని రేషనల్ బీయింగ్స్‌లా కుదటబడే సమయానికి మరో ఘోరమైన వార్త వచ్చింది.

నిన్నటి పరికరం దొరికిన స్థలానికి సరిగ్గా ఇరవై గజాల దూరంలో స్పేస్ సూట్‌లో వున్న ఓ మానవ శరీరం... పెర్‌ఫెక్ట్‌గా ప్రిజర్వ్ అయి వున్నది దొరికింది.

దానికి కొన్ని గజాల దూరంలో ఓ డైనజార్ —టిరానో సారస్ రెక్స్- పూర్తి ఫాసిల్స్ దొరికాయి. స్పేస్ సూట్ మనిషి ప్రక్కన ఓ గన్‌లాంటి పరికరం వుంది. టెక్నాలజీ ఎవరికీ తెలియనిది. డైనోజార్ శరీరపు ముందు భాగంలో ఓ వృత్తాకారపు రంధ్రం వుంది. ఎముకలతో సహా పూర్తిగా కాలిపోయినట్టుగా నీట్‌గా వుంది ఆ రంధ్రం మిగిలిన భాగం అద్భుతంగా ప్రిజర్వ్ చేయబడి వుంది.






ఓదార్పు
తైలవర్ణ చిత్రం : భరద్వాజశాస్త్రి, గిద్దలూరు.

సైంటిస్టులు మరో షాక్‌కి సిద్ధంగా లేరు.

ఇది అనూహ్యమైన మలుపు.

వారు సామూహికంగా ఎదురుచూస్తున్నది కోతుల శరీర భాగాల కోసం.

మానవ పరిణామక్రమంలో అసంపూర్ణంగా వున్న ప్రహేళికలోని భాగాన్ని పూరించి మిస్సింగ్ లింక్‌ని కనుగోవడం కోసం...

దొరికింది?

**Perfectly pressed human body in a space suit-made of unknown matriral and other itemes making neither head nor tail and companing the issue.**

స్టన్‌డ్ సైలెన్స్... టీమ్ లీడర్ చెప్పాడు.

"ఒక విధంగా మన ప్రాజెక్ట్ పూర్తయింది. ఈ మిస్టరీ సాల్వ్ చేయడం మన ప్రస్తుత కర్తవ్యం. ఏమంటారు?"

"ఎస్....ఎస్....ఎస్...."

"ఎలా సాల్వ్ చేయడం?" ఒకరు బయటకు చెప్పారు. అందరి మనసుల్లోనూ అదే ప్రశ్న.

"బోయ్! అయామ్ గోయింగ్ క్రేజీ" అన్నాడు మెక్‌డొనాల్డ్.

సెన్స్ ఆఫ్ హ్యూమర్, జోక్స్ అన్నీ ఎగిరిపోయాయి. లైఫ్ లెస్ గ్రూప్ అయిపోయారు వారందరూ చైతన్య రహితంగా.

గ్రూప్ నిర్ణయం ప్రకారం స్పెషల్ హెలికాప్టర్‌లో స్పెసిమన్స్ జాగ్రత్తగా న్యూఢిల్లీలోని "ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ రిసెర్చ్" లాబ్స్‌కి చేర్చారు. ఆ స్పెసిమన్స్ భద్రపరచిన హాల్‌కి టైట్ సెక్యూరిటీ ఎరేంజ్ చేశారు.

పెద్ద టేబుల్స్ మీద వాటిని ఉంచి వాతావరణం నుంచి, కల్మషపు వాయువుల నుంచి ఏ విధమైన ప్రమాదమ్లేకుండా జాగ్రత్త తీసుకున్నారు.

ఈ అనూహ్య సంఘటనని రేడియో, టి.వీ., పత్రికలూ ప్రముఖంగా పబ్లిసిటీ ఇచ్చాయి.

న్యూయార్క్ టైమ్స్, లండన్ టైమ్స్.

హిందూ... ఇండియన్ ఎక్స్‌ప్రెస్

లె మోండె... ఫ్రాంక్‌ఫర్ట్ జీటుంగ్... స్టెర్న్...

అసాహి షింబున్... ప్రావ్దా...

ఆలిండియా రేడియో... బి.బి.సి. N.B.C., C.B.S., A.B.C.

భారత దేశంలో అత్యధికంగా విక్రయ మవుతున్న పరుపు
Kurl-on®
దానికి తోడును కనుగొన్నది
Kurlopillo



సౌకర్యార్థకరమైన రాత్రులకు విజయం సాధించే వర్గంపై ఇప్పుడు మీరు పందెం కాయవచ్చు

KURLOPILLO -చక్కటి సౌకర్యమైన దిండ్లు మెడకు, తలకు ఖచ్చితంగా సరిపోయే మేరకు ఆదరవు.

KURLOPILLO నిద్రించే ప్రతివ్యక్తి అవసరాలకు సరి పోతుంది గట్టి ఆదరవు కోరేవారికి కల్పన దిండ్లు. మెత్తదనం విశేష సౌకర్యం ఆశించేవారికి డ్రీమ్లవర్ దిండ్లు.

KURLOPILLO మానవ సౌకర్యం తన వ్యవహారం నిర్వహింప జేసినవారినుండి. KURL-ON ఉత్పత్తిదార్లు

Kurlopillo & Kurl-on®
సంపూర్ణ విశ్రాంతియుత రాత్రులకు
కర్నాటక కన్స్యూమర్ ప్రోడక్ట్సు లిమిటెడ్
మార్కెటింగ్ డివిజన్ః ఇండస్ట్రీ హౌస్ 45, ఫెయిర్ ఫీల్డ్ రోడ్,
బెంగళూరు-560001 ఫోన్ : 72710, 70769

MASS/KURL-ON/88

Available with all Kurl-on dealers.
**Area Sales Office:** 3-4-709, Narayanguda,
Hyderabad-500 029. Phone: 234560.
Dealership inquiries welcome from unrepresented areas.

నెట్‌వర్క్స్ వాయిస్ ఆఫ్ అమెరికా... రేడియో మాస్కో... బీజింగ్...

రేడియో వేవ్స్‌లో ... టీవీ ప్రోగ్రామ్స్‌లో...

ప్రపంచంలోని అన్ని యూనివర్శిటీలలో

అన్ని కాలేజీలలో...

సైంటిఫిక్ సొసైటీలలో...

సైన్స్ మాగజైన్స్‌లో...

వర్ణనీయాంశం ఒక్కటే.

అది

ఈ స్పెసిమన్స్... వాటి విశ్లేషణవల్ల శాస్త్రప్రపంచంలో రానున్న మార్పులు.. రెవెల్యూషన్... విప్లవం...

ఆ స్పెసిమెన్స్ చుట్టూ విస్మయంతో చూస్తున్న శాస్త్రజ్ఞులు.

అందరి ముఖాల్లో ఆందోళన...

వారి మనసులకి ఏమాత్రం రెస్ట్ లేదు.

సుడిగుండాల్లా తిరుగుతున్న ఆలోచనలు...

వేడెక్కుతున్న మెదడు...

న్యూరాన్‌లో విపరీతమైన వేగంతో పనిచేస్తూ ఆలోచనల దాడిని పెంచుతున్నాయి.

మనశ్శాంతి లేదు వారికి.

నిద్ర ఎరగరు వాళ్ళు

ప్రశ్నలు?!

ఎన్నో ప్రశ్నలు?!

వందలాది ఏళ్ళ నుండి నిర్మించిన సిద్ధాంతాల శిఖరాలు కూలిపడిపోయాయి. వాటి బేస్... ఫౌండేషన్... సమూలంగా నాశనమైపోయింది. శాస్త్రజ్ఞులు ఇన్నేళ్ళూ చిన్న చిన్న ఇటుకల్లాంటి ఆలోచనా శకలాలతో మెల్లగా నిర్మించిన శాస్త్ర మందిరం కూలిపోయింది. అందరి మనసులు ఈ విపత్కర పరిస్థితిలో మనోవేదనతో విలవిల లాడిపోయాయి.

ఈ పరిణామం శాస్త్రజ్ఞులలో విచిత్రమైన మార్పులని తెచ్చింది.

కొందరు రేషనల్ ఎప్రోచ్‌తో తట్టుకోగలిగారు.

కొందరు నెర్వస్ బ్రేక్ డౌన్‌కి లోనయ్యారు.

కొందరు సీరియస్ ఆల్కహాలిక్స్‌గా మారి విపరీతంగా తాగడం మొదలుపెట్టారు. మరి కొందరు తమ మనస్సుల్లో కొట్లాడుతున్న విరుద్ధ భావనలకి తట్టుకోలేక తమలో తామే మాట్లాడుకోవడం, విపరీతంగా నవ్వడం, మళ్ళీ కాసేపటికి గుండెలు అవిసేలా కేకలు వేయడం మొదలుపెట్టారు. వీళ్ళకి డాక్టర్స్ సెడేటెవ్స్ ఇచ్చి నిద్రపుచ్చారు.

కాని సమస్య అలాగే మిగిలిపోయింది.

ఎవరీ మనిషి?

ఈ కాలపు పొరల్లోకి ఎలా వచ్చాడు?

ఎక్కడి నుండి వచ్చాడు?

ఆ డైనోజార్, ఆ మనిషి, ఆ మెషిన్ ఇలా ఒకే స్ట్రాటాలో లభించడానికి కారణం ఏమిటి?

ఇది ఎలా సాధ్యమైంది?

ఈ మిస్టరీ ఎలా సాల్వ్ అవుతోంది?

"శివశివా!"

"Meri Gott"
"Mr. Diev"
"Holy Shit!"

